క్లుప్తంగా

అల్పాహారం పంపిణీ

నల్లగొండ టౌన్ : స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 385వ రోజు అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని 41వ వార్డు కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. శ్వేత, బాలాజీనాయక్, రమణారెడ్డి, సరస్వతి, కేసాని కవిత, రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సతీష్‌కుమార్, వెంకట్‌రెడ్డి, అశోక్‌రెడ్డి పిచ్చయ్య, శివకుమార్, ఎల్వీ యాదవ్ పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మునుగోడు : మండల సర్వసభ్య సమావేశం బుధవారం మునుగోడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. అన్నిశాఖల అధికారులు నివేదికలతో సకాలంలో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

శేఖరమ్మకు నివాళి

చిట్యాల : పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు వాసా విద్యాసాగర్, రామ్మోహన్ తల్లి శేఖరమ్మ(82) సోమవారం రాత్రి మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని మంగళవారం రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, గుండెబోయిన సైదులు, పొన్నం లక్ష్మయ్య, జిట్ట నగేష్, చికిలంమెట్ల అశోక్‌లు నివాళులర్పించారు.

ఖర్జూర మొక్కల పంపిణీ

చండూరు : మండల పరిధిలోని నెర్మట గ్రామంలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ మంగళవారం గీత కార్మికులకు ఖర్జూర, ఈత మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్కల అంజయ్య గౌడ్, కట్ట స్వామి, బండమీది వెంకన్న, కట్ట శివ బురుకల యాదయ్య, బొడిగె యాదయ్య గౌడ్, దోటి లింగయ్య, మాదగోని హనుమంతు, కొంపెల్లి శంకర్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మర్రిగూడ : ఇటీవల మాల్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తిరగండ్లపల్లి గ్రామానికి చెందిన సల్వాచారి కుటుంబానికి మంగళవారం నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెం జైపాల్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట రామిడి యాదగిరిరెడ్డి, సిద్దపురం జంగయ్య, శంకర్, కృష్ణమాచారి తదితరులు ఉన్నారు.

'వేదాసు' పాదయాత్ర

నకిరేకల్ : యువజన కాంగ్రెస్ నాయకుడు వేదాసు శ్రీధర్ చేపట్టిన పల్లె పల్లెకు కాంగ్రెస్–గడపగడపకు పాదయాత్ర నకిరేకల్‌లోని పలు వార్డుల్లో మంగళవారం నిర్వహించారు. శ్రీధర్ తోపాటు మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య వార్డుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుండా జలంధర్‌రెడ్డి, గునగంటి రాజు, ముద్దం విజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంతో పర్యావరణానికి మేలు

రామగిరి(నల్లగొండ): ప్లాస్టిక్ నిషేధంతో పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి కొండూరు సత్తయ్య అన్నారు. మంగళవారం తిప్పర్తి జెడ్పీహెచ్ఎస్‌లో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్.వెంకటమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీకి విద్యార్థుల ఎంపిక

నకిరేకల్ : పట్టణంలోని ఏవీఎం పాఠశాలలో మంగళవారం ఎన్‌సీసీ క్యాంపు నిర్వహించారు. నల్లగొండలోని పోలీస్ 31వ బెటాలియన్‌కు చెందిన సుబేదారు శ్రీ చమ్‌కౌర్ సింగ్, హవల్దార్ తర్సన్ పర్యవేక్షణలో ఎన్‌సీసీ శిక్షణ కోసం 8వ తరగతికి చెందిన 50 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. అనంతరం గత సంవత్సరం ఎన్‌సీసీ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నరెడ్డి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, పాఠశాల అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్‌రెడ్డి, ఎన్‌సీసీ అధికారి నిమ్మల శంకర్ పాల్గొన్నారు.

మేరమ్మయాడి పండుగ

మర్రిగూడ : మండలంలోని కుదభాక్షపల్లి పరిధి సాయిబండాతండాలో గిరిజన మహిళలు మంగళవారం మేరమ్మయాడి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. సర్పంచ్ ఆంబోతు సుధాకర్‌నాయక్, వార్డు మెంబర్ ఆంబోతు లక్ష్మణ్‌నాయక్, జాటోతు పూలమ్మ, రమావత్ పాండునాయక్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


బోనాలతో వెళ్తున్న మహిళలు

రైతులకు తీరనున్న తిప్పలు

- చిట్యాలలో డీసీసీబీ బ్రాంచ్ ఏర్పాటు
- నేడు ప్రారంభించనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

చిట్యాల : ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆరు మండల కేంద్రాల్లో డీసీసీబీ (డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్) నూతన శాఖలు ఏర్పాటు కానున్నాయి. వీటిలో చిట్యాల, భూదాన్‌పోచంపల్లి, రాజపేట, చండూరు, మేళ్లచెర్వు, నల్లగొండలోని దేవరకొండ రోడ్డులో నూతన బ్యాంకులు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో మొట్టమొదటగా చిట్యాలలో డీసీసీబీ నూతన బ్రాంచ్‌ను బుధవారం ప్రారంభించనున్నారు.

చిట్యాల, నార్కట్‌పల్లి రైతులకు లబ్ధి

రైతులకు కావాల్సిన రుణాలు ఇచ్చేందుకు కమర్షియల్, ప్రైవేటు బ్యాంకుల అధికారులు అంతగా ఆసక్తి చూపేడం లేదు. దీంతో పంటల పెట్టుబడులకు కాకుండా ఇతర సందర్భాల్లో రుణాలు మంజూరు కాక రైతులు ఇబ్బందులు పడేవారు. ఇలాంటి తరుణంలో రైతులకు అన్ని సందర్భాల్లో అన్ని రకాల రుణాలు మంజూరు చేసే డీసీసీబీ నూతన శాఖ చిట్యాలలో ఏర్పాటు కావడంపై మండలంలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిట్యాలలో ఏర్పాటు కానున్న బ్యాంకు ద్వారా చిట్యాల మండలంలోని మూడు పీఏసీఎస్‌లతో పాటు నార్కట్‌పల్లి మండలంలోని పీఏసీఎస్ పరిధి రైతులు సద్వినియోగం చేసుకునేవిధంగా అధికారులు ఏర్పాటు చేశారు. చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల పరిధిలోని సుమారు 5 వేల మందికిపైగా రై తులకు ఈ బ్యాంకు ద్వారా సేవలు అందనున్నాయి.


బ్యాంకు ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

అందనున్న సేవలివే..

డీసీసీబీ నూతన శాఖ ద్వారా ఎల్‌టీ, ఎడ్యుకేషన్, గోల్డ్‌లోన్‌తోపాటు డెయిరీ, గొర్ల పెంపకం, ఇతర అనుబంధ వ్యవసాయ రంగాలకు సంబంధించిన రుణాలను సైతం ఇవ్వనున్నారు. అంతేకాకుండా రెండు నుంచి పది లక్షల రూపాయల వరకు సాధారణ రుణాలను సైతం పొందే వీలు రైతులకు ఉంటుంది. ఆన్‌లైన్ సేవల్లో భాగంగా గూగుల్ పే, ఫోన్ పే సౌకర్యం కల్పించనున్నారు.

నేడు బ్యాంకు ప్రారంభం..

చిట్యాలలో డీసీసీబీ నూతన శాఖను బుధవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు ప్రారంభించనున్నారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు బ్యాంకు మేనేజర్ అశోక్ తెలిపారు.

రైతులకు మెరుగైన సేవలు అందించేందుకే..



రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఉమ్మడి జిల్లాలో నూతనంగా ఆరు మండల కేంద్రాల్లో డీసీసీబీ నూతన శాఖలను ఏర్పాటు చేశాం. ఈ బ్యాంకుల్లో లావాదేవీలు జరిపి బ్యాంకు సేవలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలి. త్వరలోనే బ్యాంకు ద్వారా గూగుల్ పే, ఫోన్ పే వంటి ఆన్‌లైన్ లావాదేవీలను ఏర్పాటు చేయనున్నాం.

– గొంగిడి మహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్, నల్లగొండ

డీసీసీబీ బ్రాంచ్ ఏర్పాటు హర్షణీయం



చిట్యాలలో డీసీసీబీ శాఖ ఏర్పాటు చేయడం హర్షణీయం. ఇన్నాళ్లు రామన్నపేట, చౌటుప్పల్‌కు రైతులు రుణాల కోసం వెళ్లేవారు. చిట్యాలలో బ్యాంకు ఏర్పాటుతో రైతులకు ఇబ్బందులు తప్పినట్లయ్యింది. బ్యాంకు ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

– రుద్రారపు భిక్షం, పీఏసీఎస్ చైర్మన్, వెలిమినేడు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మర్రిగూడ : ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి వైద్యులకు సూచించారు. మంగళవారం మర్రిగూడలో ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు సీజనల్ జ్వరాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ సూపరింటెండెంట్ కరెంటోతు శంకర్‌నాయక్, వైద్యులు, దీపక్, రుబీనా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి


మాట్లాడుతున్న ఆర్డీఓ రవి

నల్లగొండ : నోడల్ అధికారులు తమకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వర్తించి ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలని నల్లగొండ ఆర్డీఓ రవి అన్నారు. మంగళవారం నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన నోడల్ అధికారులతో తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా జరిగేలా చూడాలన్నారు.

వరద నీరు రాకుండా చర్యలు చేపట్టాలి

నల్లగొండ టూటౌన్ : ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పైనుంచి వచ్చే వరద నీరు కాలనీలోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అధికారులకు సూచించారు. నల్లగొండ పట్టణంలోని 17వ వార్డు గాయత్రి కాలనీలోకి వివిధ కాలనీల నుంచి వరద నీరు వస్తుండడంతో మంగళవారం మున్సిపల్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగువ కాలనీల నుంచి దిగువన ఉన్న కాలనీల్లోకి వరద నీరు వస్తున్నందున వరద నీటిని దారి మళ్లించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ డీఈ అశోక్‌కుమార్, ఏఈ దిలీప్ భార్గవ్, పబ్లిక్ హెల్త్ ఏఈ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాగుల పంపిణీ


నల్లగొండలో బ్యాగులు అందజేస్తున్న ఆర్డీఓ రవి

నల్లగొండ టౌన్ : పట్టణంలోని బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ ఆర్డీఓ రవి స్కూల్ బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి, డైరెక్టర్ పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, ఎం.ప్రసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని నేరడ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్‌రెడ్డి రామిరెడ్డి, నర్సింహారెడ్డి మంగళవారం ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ అందజేశారు. అనంతరం ఎన్ఎంఎంఎస్ టాలెంట్ పరీక్షలో జిల్లాలో ద్వితీయ ర్యాంకు పొందిన కర్నాటి శృతికి బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జీడీపల్లి శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలోని పలివెల, కిష్టాపురం గ్రామాల్లోని జెడ్పీహెచ్ఎస్‌లలో విద్యనభ్యసిస్తూ ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్)కు ఎంపికైన విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి, నర్సింహారెడ్డి, హెచ్ఎం నర్సింహ, ఉపాధ్యాయులు దత్తేశ్వర్, యాదయ్య, అక్షయ్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి


నార్కట్‌పల్లి : మోదీ దిష్టిబొమ్మను ఊరేగిస్తున్న సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు

నకిరేకల్ : మణిపూర్‌లో మహిళలపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ నకిరేకల్‌లో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, బొజ్జ చిన వెంకులు, మర్రి వెంకటయ్య, వంటెపాక వెంకటేశ్వర్లు, సాకుంట్ల నర్సింహ, వంటెపాక కృష్ణ, లూర్దు మారయ్య, ఇందిర, నాగమణి, ఆదిమళ్ల నాగయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ : మణిపూర్‌లో హింసకు పాల్పడిన నిందితులను వెంటనే శిక్షించాలని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ మణిపూర్‌లో అల్లర్లు చెలరేగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఊరిపక్క లింగయ్య, వంపు ముత్తమ్మ, పద్మ, మంజుల, రమణ, అంజమ్మ, దుర్గమ్మ, భారతమ్మ తదితరులు ఉన్నారు.

చిట్యాల : మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలకు నిరసనగా చిట్యాలలో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల కార్యదర్శి అర్రూరి శ్రీను, నాయకులు శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, గుడిసె లక్ష్మీనారాయణ, అక్కెనపల్లి నాగయ్య, జొర్రీగల వెంకన్న, పంది నరేష్, ఐతరాజు యాదయ్య, కోనేటి రాములు, లోడె విష్ణుమూర్తి, రుద్రరవం మహేష్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మణిపూర్‌లో గిరిజన మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నార్కట్‌పల్లిలో సీపీఎంతో పాటు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు శ్రీరామోజు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు రవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగరాజు, మంద గోపాలు, కలమ్మ, సుజాత, నిర్మల, వనజాత తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పిస్తాం

కట్టంగూర్ : సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు అడిషనల్ కలెక్టర్ (నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి) ఖుష్బూగుప్తా తెలిపారు. మంగళవారం మండలంలోని కల్మెర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, కట్టంగూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలతో పాటు మొత్తం ఎనిమిది పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, తాగునీరు, దివ్యాంగులకు ర్యాంపులను పరిశీలించారు. అనంతరం కల్మెర, చెర్వుఅన్నారం గ్రామాల పంచాయతీ కార్యదర్శుల పనితీరు రికార్డులను ఎంపీడీఓ కార్యాలయంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ పి. శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ పోరెళ్ల సునిత, ఎంపీఓ అథర్‌పర్వేజ్, ఆర్ఐ కుమార్‌రెడ్డి ఉన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

యాదవుల ఆర్థిక అభివృద్ధికి కృషి


చండూరు : గొర్రెలు అందజేస్తున్న ఎంపీపీ పల్లె కళ్యాణి, అధికారులు

చండూరు : యాదవుల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ పల్లె కళ్యాణి అన్నారు. చండూరు మండలం పుల్లెంల గ్రామంలో 25 యూనిట్ల గొర్రెలను మంగళవారం ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, వెటర్నరీ డాక్టర్ సునీత, సర్పంచ్ బొబ్బల సంధ్య, గోపిడి వెంకట్ రెడ్డి, బొడ్డు సతీష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : మునుగోడులో 30 మంది లబ్ధిదారులకు అధికారులు మంగళవారం గొర్రెల పంపిణీ చేశారు. ఉప ఎన్నికల సమయంలో మునుగోడు, చండూరు, నాంపల్లి, మర్రిగూడ మండలాలకు చెందిన 4700 మంది గొల్ల,కుర్మలు తమ వాటాధనం రూ. 44,500 చెల్లించారు. ఎన్నికలు ముగిసిన అనంతరం 172 మంది లబ్ధిదారులకు గొర్రెలు అందించారు. వారం రోజులుగా దాదాపు 100 యూనిట్లు అందజేశారు.

విద్యార్థుల సంఖ్య పెంచాలి

కనగల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేవిధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఈఓ తరి రాములు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బుడుమర్లపల్లి, లింగాలగూడెం, కురంపల్లి ప్రాథమిక పాఠశాలలతోపాటు జి యడవల్లి ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు. బుడుమర్లపల్లి పాఠశాల 2వ తరగతి విద్యార్థిని ఎక్కువ టేబుల్స్ నేర్చుకున్నందున అభినందించి ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

• రోగుల అవస్థలు



జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు తిప్పలు తప్పడం లేదు. కరెంటు లేక కంప్యూటర్లు పనిచేయక మంగళవారం ఓపీ లైన్‌లో రోగులు పడిగాపులు కాయాల్సి వచ్చింది. దీంతోపాటు వీల్ చైర్లు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ నల్లగొండ

పేదింటి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి భరోసా

కేతేపల్లి : పేదింటి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి పథకం కొండంత భరోసా అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు చెక్కులు, బొప్పారం గ్రామంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంగళవారం ఆయన కేతేపల్లిలో పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల వివాహాలు తల్లిదండ్రులకు భారం కాకూడదనే సదుద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఎస్.మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మారెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, సర్పంచులు బడుగుల శ్రీనివాస్, కట్ట శ్రవణ్, బచ్చు జానకిరాములు, జాల వెంకట్‌రెడ్డి, కక్ర ప్రభాకర్‌రెడ్డి, సీహెచ్.అశ్విని ఎంపీటీసీలు దాచేపల్లి నర్మదనాగేశ్వరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరం లాంటిదని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు మంజూరైన షాదీ ముబాకర్, కల్యాణ లక్ష్మి చెక్కులను నకిరేకల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం డీసీసీబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్ : చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కాంగ్రెస్ కార్యకర్తలే నా బలం.. బలగం


మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి

మర్రిగూడ : మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తన బలం, బలగం అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో, మునుగోడు నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంఖా మోగించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 28 నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్ర 75 రోజులపాటు కొనసాగిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్నేని అనిత, వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెం జైపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు నక్క తిరుపతయ్య, కొట్టం శ్రీనివాస్, రామిడి యాదిరెడ్డి, వెన్నమనేని సుధాకర్‌రావు, మాదగోని కృష్ణయ్య, మెండు నర్సింహారెడ్డి, గుమ్మకొండ రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు త్వరలో సేఫ్టీ మోకులు

నకిరేకల్ : కల్లుగీత వృత్తిలో ప్రమాదాల నివారణకు త్వరలో గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందజేయానికి ప్రభుత్వం ప్రణాళిక రచిస్తోందని కల్లుగీత కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పల్లె రవి కుమార్‌గౌడ్ అన్నారు. నకిరేకల్‌లోని గౌడ్ సంఘం భవనంలో నకిరేకల్, కట్టంగూరు, శాలిగౌరారం, కేతేపల్లి మండలాల కల్లు గీత సొసైటీల అధ్యక్షులతో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడి మృతి చెందిన నకిరేకల్‌కు చెందిన కాసుల శ్రీరాములు కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.25 వేల చెక్కు, గాయపడిన కేతెపల్లి మండలం ఇనుపాములకు చెందిన తండు జానయ్య కుటుంబానికి రూ.15 వేల చెక్కు అందజేశారు. నకిరేకల్ కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ యూసఫ్, ఎక్సైజ్ సీఐ శేఖర్, ఎస్ఐ రామకృష్ణ, బుర్రె కిరణ్, సంఘం ప్రతినిధులు, వివిధ సొసైటీల అధ్యక్షులు కొండ శ్రీను, చనగాని రాంబాబు, కొంపల్లి యాదయ్య, కొండ రాములు, భూపతి నరేష్, కొప్పుల అంజయ్య, భూపతి వెంకటనారాయణ, చనగాని రవి, చెవుగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేస్తున్న పల్లె రవి

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి


మర్రిగూడ : విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధిత రైతు తొడిటే అల్లూరు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని తమ వ్యవసాయ పొలం సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు ఎద్దు మేత మేసుకుంటూ వెళ్లి విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడినట్లు తెలిపారు.

మొక్కల పంపిణీ


మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ పున్న గణేశ్

నల్లగొండ టూటౌన్ : మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తున్న మొక్కలు నాటి సంరక్షించుకోవాలని 5వ వార్డు కౌన్సిలర్ పున్న గణేశ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మహిళా ప్రాంగణంలో స్థానికులకు దానిమ్మ, జామ, బొప్పాయి, మామిడి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల మొక్కలను ఇంటి ఆవరణలో నాటి పెంచి పెద్ద చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ ఎస్. రవీందర్, పారిశుద్ధ్య కార్మికులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో పాము కలకలం


కలెక్టరేట్‌లోని వరండాలో తిరుగుతున్న పాము

నల్లగొండ : వర్షాలు కురుస్తుండడంతో కలెక్టరేట్ కార్యాలయంలోకి పాములు వస్తున్నాయి. మంగళవారం పౌర సరఫరాల శాఖ కార్యాలయం సమీపంలోని వరండాలో పాము పిల్ల ప్రత్యక్షమైంది. దీంతో కలెక్టరేట్‌కు వచ్చిన ప్రజలు భయపడిపోయారు. వరండాకు ఇరువైపులా గడ్డి విపరీతంగా పెరగడంతో అక్కడి నుంచి పాము వరండాలోకి వచ్చింది.

రెండో రోజుకు చేరిన దీక్ష

నల్లగొండ : తమకు కనీస వేతనం చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికులు నల్లగొండ మిషన్ భగీరథ ఎస్ఈ కార్యాలయం ఎదుట చేస్తున్న రిలే దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో జంజిరాల శ్రీనివాస్, నిమ్మనగోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లైబ్రేరియన్‌కు డాక్టరేట్


రాజారాం

నల్లగొండ రూరల్ : స్థానిక మహిళా డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ సుంకరి రాజారాంకు ఉస్మానియా యూనివర్సిటీ మంగళవారం డాక్టరేట్ ప్రకటించింది. ఇన్‌ఫర్మేషన్ సికింగ్ బిహేవియర్ అండ్ యాక్టిట్యూడ్ ఆఫ్ యూజర్స్ ఇన్ నేషనల్ రీసెర్చ్ ఇనిస్ట్యూషన్ హైదరాబాద్ స్టడీపై డాక్టర్ ఆర్ కె పవన్‌కుమార్ పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకుగాను రాజారాంకు డాక్టరేట్ ప్రకటించారు.

రేగట్టె వాసికి..

కనగల్ : మండల పరిధిలోని రేగట్టె గ్రామానికి చెందిన గంజి మల్లేష్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. హైదరాబాద్‌లోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో సీనియర్ జియాలజిస్ట్, ఫ్యాకల్టీగా విధులు నిర్వహిస్తున్న మల్లేష్ ఉస్మానియా యూనివర్సిటీ జియాలజీ విభాగం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ ఎంఎస్ రెడ్డి(రిటైర్డ్), ఎమెరిటస్ ప్రొఫెసర్ సి. లీలానందం(రిటైర్డ్) పర్యవేక్షణలో «అనార్థోసిటిక్ శిలల పెట్రోలాజికల్, జియోకెమికల్ అధ్యయనాలు, ఖమ్మం స్కిస్ట్ బెల్ట్, తెలంగాణలో వాటి టెక్టోనిక్ సెట్టింగ్» అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను తనకు డాక్టరేట్ లభించినట్లు మల్లేష్ తెలిపారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

శాలిగౌరారం : వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని వీఆర్ఏలు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వీఆర్ఏ జేఏసీ జిల్లా కోకన్వీనర్ మహ్మద్ రఫీ, మండల అధ్యక్షుడు పడాల లింగయ్య, ఉపేందర్, సుధాకర్, ప్రశాంత్, మమత, రాములు, సైదులు, అడివయ్య, మహమూద్ పాల్గొన్నారు.

మర్రిగూడ : వీఆర్ఏలకు పే స్కేల్ జీఓ విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మర్రిగూడ మండలంలోని వీఆర్ఏలు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏలు పిట్టల పాండు, పాముల నర్సింహ, మంత్రి యాదయ్య, పోలె వెంకటయ్య, ఎట్టయ్య, జంగయ్య, రామస్వామి, జయమ్మ, ముత్తమ్మ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.


శాలిగౌరారం : పాలాభిషేకం చేస్తున్న వీఆర్ఏలు